# ఎగారలోయ్... ఎగరాలి..



**పల్లవి :**

ఎగరాలోయ్ ఎగరాలోయ్

భారత జెండా ఎగరాలోయ్

త్రివర్ణ జెండా ఎగరాలోయ్

మా సువర్ణ జెండా ఎగరాలోయ్

**చరణం 1 :**

మూడు రంగుల ముద్దుల జెండా

ముల్లోకాలను మురిపే జెండా

అమర వీరుల ఐక్యపు జెండా

సమర వీరుల స్వరాజ్య జెండా

**చరణం 2 :**

శాంతిని చూపే తెల్లదనం

పైరుపంటల పచ్చదనం

శౌర్యము చాటే కాషాయం

ధర్మము తెలిపే అశోక చక్రం

**చరణం 3 :**

హిమాలయముపై ఎగిరే జెండా

ఢిల్లీ కోటపై ఎగిరే జెండా

కాశ్మీరమైన కన్యాకుమారైన

రెపరెపలాడుతు నిలిచే జెండా

ఎగరాలోయ్ ఎగరాలోయ్

భారత జెండా ఎగరాలోయ్

త్రివర్ణ జెండా ఎగరాలోయ్

సువర్ణ జెండా ఎగరాలోయ్

hamari-hindi.com